సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

78932 44734

నంబర్‌ను సంప్రదించండి


# ఉపాధికి ఇం‘ధనం’

- ఆటోవాలాలకు అండగా వైఎస్సార్ వాహన మిత్ర
- ఏటా రూ.10వేల నగదు జమ



**కంచరపాలెం:** అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు కూడా భరోసా కల్పించింది. వైఎస్సార్ వాహన మిత్ర పథకం ప్రవేశ పెట్టి ప్రతి ఆటో కార్మికుడికి ఏటా రూ .10 వేలు నగదు సాయం అందజేసి చేదోడుగా నిలిచింది. దీంతో ఆటోవాలాలు బెంగ లేకుండా ఫిట్ నెస్, ఇన్సూరెన్స్ వంటి కట్టుకోవడంతో పాటు నిర్వహణ పనులకు ఆ నగదు ఉపయోగించుకున్నారు. తమకు ఏటా అండగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తామంతా మద్దతుగా ఉంటామని ఆటో కార్మికులు, వారి కుటుంబాలు చెబుతున్నారు.

**ఖాతాల్లో నగదు జమ**

జోన్-5కి సంబంధించి ఒక్క విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 2023-24 ఏడాదికి గాను 1077 మంది ఆటో కార్మికులకు వైఎస్సార్ వాహన మిత్ర పథకంలో రూ 1,07,70,000లు ఖాతాల్లో జమ చేశారు. గత ప్రభుత్వాలు ఆటో కార్మికులను ఆదుకోవడానికి ఎలాంటి పథకాలు అమలు చేయలేదు. వాహన మిత్ర పథకం ద్వారా ప్రతి ఏటా రూ. 10 వేలు సాయం చేసి తమను అప్పుల ఊబి నుంచి అభివృద్ధి వైపు పయనించేలా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని వారంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**2023-24 సంవత్సరానికి వైఎస్సార్ వాహన మిత్ర లబ్ధిదారుల వివరాలు**

| వార్డు | లబ్ధిదారులు (ఆటో కార్మికులు) | నగదు రూ.లు |
|---|---|---|
| 40 | 35 మంది | 3,50,000 |
| 52 | 98 | 9,80,000 |
| 56 | 136 | 13,60,000 |
| 57 | 195 | 19,50,000 |
| 58 | 107 | 10,07,000 |
| 59 | 175 | 17,50,000 |
| 60 | 54 | 5,40,000 |
| 61 | 80 | 8,00,000 |
| 62 | 118 | 11,80,000 |
| 63 | 79 | 7,90,000 |

## వాహన మిత్రతో వాహన యోగం...



నాలుగేళ్లుగా వైఎస్సార్ వాహన మిత్ర పథకం వర్తించింది. దీంతో పాత ఆటో అప్పు పూర్తిగా తీరి కొత్త ఆటో కొన్నాను. వైఎస్ జగన్ పాలనలో సొంత ఆటో నడుపుతూ కుటుంబానికి పోషించుకుంటున్నాను. జగన్ రుణం తీర్చలేనిది

-పి. దుర్గారావు, లబ్ధిదారు, ఊర్వశికూడలి

## కష్టాలు తీరాయి



అప్పులు చేసి ఆటో కొని కుటుంబాన్ని నెట్టుకొస్తున్న సమయంలో ప్రజాసంకల్ప యాత్రలో ఆటో కార్మికుల సమస్యలు చూసిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైఎస్సార్ వాహన మిత్ర పథకం ప్రవేశపెట్టి మా కష్టాలు తీర్చాడు. వాహన మిత్ర ద్వారా వచ్చే డబ్బుతో అప్పులు తీరాయి. సంతోషంగా ఉన్నాం.

-కె. గోపి, ఆటో కార్మికుడు, కంచరపాలెం

## వాహనమిత్ర తో ఆనందం



అర్హులైన లబ్ధిదారులకు ‘వైఎస్సార్ వాహన మిత్ర’ పథకం ద్వారా ఖాతాల్లో నగదు జమ చేయడం ఆనందంగా ఉంది. ఆటో వాలాలకు డబ్బులు ఎందుకు అని విమర్శలు చేసినా మా కష్టాలు కళ్లారా చూసిన జగన్‌మోహన్‌రెడ్డి మాకు అండగా నిలిచారు. వీటితో పాటు సంక్షేమ ఫలాలు అందించిన ప్రభుత్వానికి అండగా ఉంటాం.

– గొంప వెంకటరమణ, ఆటో డ్రైవర్,104ఏరియా

# అడుగడుగునా నీరా‘జనం’



వెంకటాపురంలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న బొత్స ఝాన్సీ, ఆదారి ఆనంద్ కుమార్

- వెంకటాపురంలో బొత్స ఝాన్సీ, ఆదారి ఆనంద్‌కుమార్‌కు ఘన స్వాగతం
- ఇంటింటా జోరుగా ప్రచారం

**గోపాలపట్నం:** వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీకి, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్‌కు వెంకటాపురంలో ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. నందమూరి నగర్, శ్రీ సాయి నగర్, జనతా కాలనీ, పద్మనాభ నగర్ ప్రాంతాల్లో సోమవారం గడప గడపకు వెళ్లి నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో లబ్ధిని పొందామని, ఆయన రుణం తీర్చుకుంటామని స్థానికులు బొత్స ఝాన్సీ, ఆదారి ఆనంద్‌కుమార్‌కు ఆనందంతో చెప్పారు. స్థానికులతో వారు ఆప్యాయంగా మాట్లాడారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నందమూరి నగర్‌లో ముస్లింలు తమ సమస్యలను ఆనంద్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఆయన తాను ఎమ్మెల్యేగా గెలిచిన రెండు నెలల్లో ఇక్కడి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో భాగంగా పలు ఆలయాల్లో దర్శనాలు చేసుకున్నారు.

**సంక్షేమ కాంతులు**

ప్రజలకు సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై అభిమానం తనకు ఎంతగానో సంతోషాన్ని కలిగిస్తోందని ఆనంద్‌కుమార్ అన్నారు. ప్రతీ ఇంటా సంక్షేమ కాంతులు వెల్లివిరుస్తున్నాయని, ఆ వెలుగులు వారి ముఖాల్లో ప్రతిఫలిస్తున్నాయని అన్నారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేస్తామన్న దృఢ సంకల్పం కనిపిస్తోందన్నారు. ఎంపీగా బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యేగా తాను గెలుస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజల అభిమానంతో ఆ నమ్మకం కలుగుతోందన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, జీవీఎంసీ కో-ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు పీలా ఉమా రాణి, పేడాడ రమణి కుమారి, యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పీలా రమాకుమారి, ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు, జేసీఎస్ క్లస్టర్ అధ్యక్షుడు గేదెల మురళీకృష్ణ, 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, బండారు వరలక్ష్మి, స్థానిక నాయకులు సాలాపు మారయ్య, కంపర సత్తిబాబు, దవళ గోపాల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ‘ప్రతీ గడపకు వెళ్లండి..’

- ఐదేళ్లలో అందించిన సంక్షేమ పథకాలను వివరించండి
- ఓటరు జాబితాలన్నీ సరి చూసుకోండి
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి
- బూత్ కన్వీనర్లకు దిశానిర్దేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఆదారి ఆనంద్‌కుమార్

**మల్కాపురం:** ‘ ప్రతీ గడపకు వెళ్లండి.. ప్రజలను నేరుగా కలవండి.. గత ఐదేళ్లలో జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించండి. ఆయా ప్రాంతాల్లో చేసిన అభివృద్ధిని తెలియజేయండి. రానున్న రోజుల్లో చేయనున్న అంశాలను తెలపండి’ అని వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్ బూత్ కన్వీనర్లకు సూచించారు. జీవీఎంసీ 59వ వార్డులోని పార్టీ క్యాంప్ కార్యాలయం వద్ద 60వ వార్డు పరిధిలోని బూత్ కన్వీనర్లతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆదారి మాట్లాడారు. ప్రతీ బూత్ కన్వీనర్ తమ పరిధిలోని నివాసాలకు వెళ్లి ప్రజలకు కలిసి, ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలన్నారు. పార్టీ పశ్చిమ ఎన్నికల పరిశీలకులు ఎస్.ఎ.రెహ్మాన్, పీలా ఉమారాణి, 60వ వార్డు కార్పొరేటర్ పి.వి. సురేష్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతీ బూత్ కన్వీనర్‌కు తమ పరిధిలోని ఓటర్లపై ఓ అంచనా ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరు పార్టీ విజయానికి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో క్లస్టర్ అధ్యక్షుడు అంగ రామ్‌ప్రసాద్, పార్టీ నాయకులు ఆదారి హరీష్, జి.వి.ఎల్.నరేష్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణపై ఫోకస్

- డీసీపీ-2 సత్తిబాబు
- నూతన ద్విచక్రవాహనాల ప్రారంభం



అధునాతన ద్విచక్రవాహనాలను ప్రారంభిస్తున్న డీసీపీ సత్తిబాబు

**గోపాలపట్నం:** నగరంలో నేరాలతో పాటు రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ఫోకస్ పెట్టినట్టు డీసీపీ-2 సత్తిబాబు తెలిపారు. జోన్-2 పరిధిలో పలు పోలీస్ స్టేషన్లకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ద్విచక్ర వాహనాలు వచ్చాయి. వాటిని సోమవారం ఆయన ఏసీపీ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ-2 సత్తిబాబు మాట్లాడుతూ ఈ ద్విచక్ర వాహనంలో చాలా ప్రత్యేకతలు ఉన్నాయన్నారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకు.. సూచనలు ఇచ్చేందుకు మైక్ సదుపాయం ఉందన్నారు. సైరన్, ప్రథమ చికిత్స కోసం కిట్ పొందుపరిచామన్నారు. వాహనం వెనుక భాగంలో కెమెరాతో పాటు స్క్రీన్ ఉందని తెలిపారు. ఇది ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన వారి ఫొటో తీసి ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శించడంతో పాటు వెంటనే ఫైన్ కూడా రైజ్ చేస్తుందని తెలిపారు. జోన్ పరిధిలో 7 వాహనాలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, సీఐ చక్రధరరావు,సిబ్బంది పాల్గొన్నారు.

## 62వ వార్డులో జోరుగా ఎన్నికల ప్రచారం

**సింధియా:** జీవీఎంసీ 62వ వార్డు దుర్గానగర్ 147 పోలింగ్‌బూత్ పరిధిలో జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి గడప గడపకు వెళ్లి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్‌ను, ఎంపీగా బొత్స ఝాన్సీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు భీశెట్టి గణేష్, స్థానిక నాయకులు భారతి, నక్కా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీకి మద్దతివ్వండి



గౌరీ సేవా సంఘం నాయకులతో బొత్స ఝాన్సీ, కె.కె.రాజు, ఆదారి ఆనంద్‌కుమార్

**తాటిచెట్లపాలెం:** రైల్వే న్యూకాలనీలోని గౌరీ సంక్షేమ సేవా సంఘం కార్యాలయంలో సంఘ అధ్యక్షుడు బుద్ధ శివాజీ ఆధ్వర్యంలో సోమవారం వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతివ్వాలని సంఘ సభ్యులను వారు కోరారు. కార్యక్రమంలో పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్, నియోజకవర్గ పరిశీలకుడు బాణాల శ్రీనివాస్, పార్టీ నాయకులు పేడాడ రమణికుమారి, పీలా ఉమారాణి, పిల్లా రమాకుమారి, కోలా గురువులు, కార్పొరేటర్లు పి.ఉషశ్రీ, ఆళ్ల లీలావతి శ్రీనివాస్, ఆళ్ల శివగణేష్, సంఘ నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆనంద్ అన్న వెంటే మేమంతా..



59వ వార్డు యువతతో పుర్రె సురేష్‌యాదవ్

**మల్కాపురం:** వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్ విజయం కోసం తామంతా శక్తికి మించి పని చేస్తామని 59వ వార్డు ప్రాంత యువత నినదించారు.వార్డులోని పలు ప్రాంతాలకు చెందిన సుమారు 120 మంది యువకులు నక్కవానిపాలెంలోని పార్టీ కార్యాలయం వద్ద ఇండస్ట్రియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్‌యాదవ్ ఆధ్వర్యంలో వీరంతా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ యాదవ్ మాట్లాడుతూ కష్టం అంటే పలికే వ్యక్తి ఆదారి ఆనంద్‌కుమార్ అన్నారు. కష్టం అంటే కంటికి కనపించని వ్యక్తి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు అని విమర్శించారు. కష్టం అంటే ముందు ఉన్న వ్యక్తి ఆనంద్‌కుమార్‌ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు నర్సింగ్‌యాదవ్,సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి.. అండగా ఉంటారు



కొత్తపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న రమా కుమారి, రమణ కుమారి, నాయకులు

**గోపాలపట్నం:** ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచనతో బరిలో నిలిచిన వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్‌తో పాటు ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని అధిక మెజారిటీ గెలిపించాలని యలమంచిలి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి పిలుపునిచ్చారు. ఆమె 89వ వార్డు ఆదర్శనగర్‌లో పశ్చిమ ఎన్నికల పరిశీలకురాలు పేడాడి రమణకుమారితో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా ఆదారి ఆనంద్ కుమార్‌ను, ఎంపీగా బొత్స ఝాన్సీని ఎన్నుకోవాలని కోరారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మీకు ఆనంద్ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో క్లస్టర్ అధ్యక్షుడు అయితంశెట్టి రేణుకా గోపాలకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ ఆళ్ల పైడిరాజు, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి గేదెల మురళీ కృష్ణ, నాయకులు దొడ్డి కిరణ్, మాజీ కార్పొరేటర్ అయితంశెట్టి కోటేశ్వరరావు, మళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ‘పశ్చిమ’ వైఎస్సార్‌సీపీలో అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం

**గోపాలపట్నం:** వైఎస్సార్‌సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఆ పార్టీ అనుబంధ విభాగాలకు అధ్యక్షులను సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. నియోజకవర్గంలో 1, 2 ,3, 4 క్లస్టర్లలో ఆయా విభాగాల్లో అధ్యక్షుల నియామకాలు చేపట్టారు.

**క్లస్టర్-1**

| | |
|---|---|
| మహిళా విభాగం అధ్యక్షురాలు | పీర్ల మసేనమ్మ |
| బీసీ విభాగం అధ్యక్షుడు | మద్దు దనరాజ్ |
| ఎస్సీ సెల్ అధ్యక్షుడు | యలగాడ రాజు |
| మైనారిటీ సెల్ అధ్యక్షుడు | ఎండీ సమత్ |
| విద్యార్థి విభాగం అధ్యక్షుడు | పెనుమల్ల నాగతేజ |
| వీవర్స్ విభాగం అధ్యక్షుడు | జి. శ్రీనివాసు |
| వైఎస్సార్ టీయూసీ అధ్యక్షుడు | వర్థిపత్రి నరసింహ మూర్తి |
| వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షుడు | జి. గౌరీశ్వరరావు |
| పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు | జి. గురునాథ రెడ్డి |
| వాణిజ్య విభాగం అధ్యక్షుడు | సీహెచ్ అశోక్ |
| క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు | చింత ప్రభాకర్ |

**క్లస్టర్-2**

| | |
|---|---|
| మహిళా అధ్యక్షురాలు | మళ్ల ధనలత |
| బీసీ అధ్యక్షుడు | అద్దాడ మనోహర్ |
| ఎస్సీ సెల్ అధ్యక్షుడు | గునత సుందరరావు |
| మైనారిటీ సెల్ అధ్యక్షుడుగా | ఎస్‌కే మీరా |
| ఎస్టీసెల్ అధ్యక్షుడు | చింతల నాగరాజు |
| విద్యార్థి విభాగం అధ్యక్షుడు | విశ్వనాథ్ రెడ్డి |
| వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షుడు | ఉద్దాడ భాస్కరరావు |
| వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షుడు | గాలి సన్యాసిరావు |
| పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు | జి. సత్యనారాయణ రెడ్డి |
| వాణిజ్య విభాగం అధ్యక్షుడు | వేముల రాము |
| క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు | చెరుకూరి ముకుందరావు |

**క్లస్టర్-3**

| | |
|---|---|
| మహిళా అధ్యక్షురాలు | దాసరి దుర్గ |
| బీసీ సెల్ అధ్యక్షుడు | మగ్గి |
| ఎస్సీసెల్ అధ్యక్షుడు | చంగల ఈశ్వరరావు |
| ఎస్టీసెల్ అధ్యక్షుడు | డి సమ్మి |
| మైనారిటీ సెల్ అధ్యక్షుడు | ఎండీ మల్లిక్ షా |
| విద్యార్థి విభాగం అధ్యక్షుడు | కద ధనుంజయ్ |
| వీవర్స్ వింగ్ అధ్యక్షుడు | వెదుదల శ్రీను |
| వైఎస్సార్ టీయూసి విభాగం అధ్యక్షుడు | దమ్ము గోవింద్ |
| వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షుడు | డి వీర బాబు |
| పబ్లిసిటీ విభాగం అధ్యక్షుడు | నగిరెడ్డి వినోద్ |
| వానిజ్య విభాగం అధ్యక్షుడు | కొల్లూరి వెంకటేష్ |
| క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు | డేవిడ్ పాల్ |

**క్లస్టర్-4**

| | |
|---|---|
| మహిళా అధ్యక్షురాలు | భోనసింగి సరోజా |
| బీసీ సెల్ అధ్యక్షుడు | రెడ్డి కూర్మారావు |
| ఎస్సీ సెల్ అధ్యక్షుడు | దానియేలు |
| ఎస్టీ సెల్ అధ్యక్షుడు | ధలై భాస్కరరావు |
| మైనారిటీ సెల్ అధ్యక్షుడు | ఎస్‌కే నాగూర్ |
| విద్యార్థి విభాగం అధ్యక్షుడు | లంక కార్తీక్ |
| వీవర్స్ విభాగం అధ్యక్షుడు | బంటు కృష్ణ మూర్తి |
| వైఎస్సార్ టీయూసీ విభాగం అధ్యక్షుడు | దుప్పసల జగదీష్ |
| వైఎస్సార్ సేవాదల్ అధ్యక్షుడు | ఎం. సన్యాసిరావు |
| పబ్లిసిటీ విభాగం అధ్యక్షురాలు | టి .గుణవతి |
| వాణిజ్య విభాగం అధ్యక్షుడు | యు. ప్రకాష్ |
| క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షురాలు | రేఖ ఉషారాణి |

## క్లుప్తంగా

### మర్యాదపూర్వక కలయిక



కోలగట్ల వీరభద్రస్వామికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసరావు

**గోపాలపట్నం:** రాష్ట్ర శాసన సభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామిని సోమవారం రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు విజయనగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు ఆర్యవైశ్య సంఘ సభ్యులు కుమరగంటి శ్రీనివాసరావు, తమ్మన భాస్కర్, గోపాలపట్నం ఆర్యవైశ్య సంఘం సభ్యులు గణేష్, నాగేశ్వరరావు, రమేష్, సతీష్, ముప్పిడి రమేష్, బి. శ్రీనివాసరావు, కె. సత్య నారాయణ, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

### భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పూజలు



పూజలో పాల్గొన్న కార్పొరేటర్ సుధ

**మల్కాపురం:** జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం యాదవవీధిలోని శ్రీకృష్ణుడి ఆలయంలో సోమవారం అయ్యప్ప స్వామి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు చేపట్టారు. అయ్యప్ప భక్తులు స్వామి కీర్తనలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు.అనంతరం నిర్వహించిన భారీ అన్న సమారాధనలో భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు.

### ఎయిర్‌పోర్టులో ఉబర్ డ్రైవర్ల ఆందోళన



విమానాశ్రయంలో ఆందోళన చేస్తున్న ఉబర్ క్యాబ్ డ్రైవర్లు

**గోపాలపట్నం:** విశాఖ విమానాశ్రయంలోని ఉబర్ పికప్ పాయింట్ వద్ద డ్రైవర్లు ఆందోళన చేపట్టారు. సీఐటీయూ క్యాబ్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో నినాదాలు చేశారు. డ్రైవర్లకు ఇవ్వాల్సిన రేట్లు బాగా తగ్గించారని అంతే కాకుండా ప్లాట్‌ఫారం ఫీజు రూ. 38 కట్టాలని చెప్పడంతో చాలా తీవ్రంగా నష్టపోతున్నామని వాపోయారు. ప్లాట్‌ఫారం ఫీజు రద్దు చేయాలని.. అర్ధరాత్రి క్యాబ్ రేట్లలో 50 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### నడిరోడ్డుపై.. దయనీయంగా..



నొప్పితో విలవిలాడుతున్న వృద్ధుడు

**మల్కాపురం:** నడిరోడ్డుపై నొప్పితో రోడ్డుపై దొర్లుతూ ఓ వృద్ధుడు పడిన వేదన చూపరులను కంటతడి పెట్టించింది. కాళ్లు, చేతులు, తల, వీపు, కాళ్లపై గాయాలై రక్తస్రావం కావడంతో విలవిల్లాడిన దృశ్యం 60వ వార్డు పరిధి గుల్లలపాలెం వుడా కాలనీని ఆనుకుని ఉన్న ఎఫ్ఆర్‌యూ ఆస్పత్రి వెనక ఈ సేవ మార్గం వద్ద కనిపించింది. వివరాలివి.. సుమారు 60 ఏళ్ల వయసు గల ఓ వృద్ధుడు ఖాళీసీసాలు, కవర్లు ఏరుకుంటూ జీవనం సాగిస్తుండేవారు. అతని మానసిక పరిస్థితి గానీ, బంధువులు ఎవరైనా ఉన్నారా అనేది గానీ తెలియదు. రోజూ మాదిరిగానే సోమవారం ఉదయం ఖాళీసీసాలను సేకరిస్తూ.. ఒక్కసారిగా రోడ్డుపై పడి గిలగిలలాడిపోయాడు. తనలో తనే మాట్లాడుకుంటూ రోదించాడు. ఆ బాధతో అటూ ఇటూ దొర్లడంతో శరీరభాగాలపై పలుచోట్ల గాయాలయ్యాయి. దీంతో ఆ సమయంలో అటువైపు వస్తున్న 59వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు ఖాన్, పలువురు పాదచారులు మల్కాపురం పోలీసులకు సమాచారం ఇచ్చారు. కానిస్టేబుల్ వచ్చి 108కు సమాచారం అందించారు. వెంటనే అంబులెన్స్‌లో వృద్ధుడిని కేజీహెచ్‌కు తరలించడంతో అక్కడ చికిత్స పొందుతున్నారు.

# హోలీ జోష్



కాలనీవాసులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ మేయర్ శ్రీధర్

**విశాఖ విద్య:** జీవీఎంసీ 52 వార్డు మద్రిపాలెం వుడా లే అవుట్ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు సోమవారం ఉత్సా హభరిత వాతావరణంలో జరిగాయి. చిన్నారులు, మహిళలు రంగులు జల్లుకుంటూ ఉత్సాహంగా గడిపారు. వేడుకల్లో డిప్యూటీమేయర్ జియ్యాని శ్రీధర్ పాల్గొని అందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ మన జీవనవిధానమే రకరకాల రంగులతో మమేకమై ఉందన్నారు.

**మల్కాపురం:** కలర్‌ఫుల్ ఫెస్టివల్ హోలీని పారిశ్రామిక ప్రాంతంలో సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. యువత, చిన్నారులు, నార్త్ ఇండియన్లు ఉత్సాహంగా వసంతోత్సవంలో పాల్గొన్నారు. ఒకరి పై ఒకరు రంగులు చల్లుకుంటూ, ఆనందంగా డ్యా న్సులు చేశారు. మల్కాపురం వద్ద నిర్వహించిన వేడుకల్లో చిన్నారులు కేక్ కట్ చేశారు. ప్రకాష్‌నగర్, జనతా కాలనీ, శ్రీహరిపురం, కోరమాండల్, నక్కవానిపాలెం, జింక్ ప్రాంతాల్లో పలువురు విద్యార్థులు, చిన్నారులు ప్లాస్టిక్ డ్రమ్ముల్లో రంగునీటిని కలుపుకొని, పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు.



ప్రకాష్ నగర్‌లో రంగులు చల్లుకుంటున్న చిన్నారులు


సాక్షి

మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
వైజాగ్ వెస్ట్
8978872250

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వైజాగ్ వెస్ట్
9912222753, 9705933394
Office mail : sakshiadvtvsp@gmail.com